# 22 MARCH
# WORLD WATER DAY
## 2019 Leaving no one behind

UN WATER

*World Water Day was officially assigned to 22 March in 1993 by the United Nations to remind people about the significance of water and to promote sustainability for fresh water resources' management.*

This year's theme for WWD, 'Leaving no one behind', adapts the central promise of the 2030 Agenda for Sustainable Development that as sustainable development progresses, everyone must benefit. SDG 6 is to ensure availability and sustainable management of water for all by 2030. Today, billions of people are still living without safe water - their households, schools, workplaces, farms and factories struggling to survive and thrive. Women, children, elderly, refugees, poor, indigenous communities, disabled people and many other marginalized groups are often overlooked, and face discrimination, as they try to access and manage the safe water they need. Water is a basic human right. Together with access to sanitation, safe water underpins public health and is therefore critical to sustainable development and a stable and prosperous world. We cannot move forward as a global society while so many people are living without safe water. At a time of immense global challenges - poverty, inequalities, natural disasters, humanitarian crises and forced displacement – the 2019 edition of WWD looks at why people have been left behind and how access to water and sanitation and sustainable water management can be drivers of change.





## About CGR

Council for Green Revolution (CGR), environmental organization facilitated planting 3.2 million saplings, involving 10, 21,669 school children from 3,538 schools in Telangana and AP. Organized 3 regional and 2 national conferences and bringing forth an environmental outlook on these hills. CGR facilitated sustainable development of Silarpalli. CGR is in developing Earth Centre, a world class environmental and research institution. Recieved Harithamitra Award for 2016 & 17 and Justice Kuldeep Singh National Award.

## SDG6 Sub-Targets to be achieved by 2030

6.1: Universal and equitable access to safe and affordable drinking water for all

6.2: Access to adequate and equitable sanitation and hygiene for all and end open defecation, paying special attention to the needs of women and girls and those in vulnerable situations

6.3: Improve water quality by reducing pollution, eliminating dumping and minimizing release of hazardous chemicals and materials, halving the proportion of untreated wastewater and substantially increasing recycling and safe reuse globally

6.4: Substantially increase water-use efficiency across all sectors and ensure sustainable withdrawals and supply of freshwater to address water scarcity and substantially reduce the number of people suffering from water scarcity

6.5: Implement integrated water resources management at all levels, including through transboundary cooperation as appropriate

6.6: Protect and restore water-related ecosystems, including mountains, forests, wetlands, rivers, aquifers and lakes

6.A: Expand international cooperation and capacity-building support to developing countries in water- and sanitation-related activities and programmes, including water harvesting, desalination, water efficiency, wastewater treatment, recycling and reuse technologies

6.B: Support and strengthen the participation of local communities in improving water and sanitation management.




## Water for all - What you can do:

- Pledge to conserve and sustainably manage water
- Take up soil, water, moisture, conservation programmes
- Plant and protect trees
- Encourage others to be part of water secure world

COUNCIL FOR GREEN REVOLUTION: 1448, STREET NO.17, BANJARA GREEN COLONY, ROAD NO.12, BANJARA HILLS, HYDERABAD – 500034. CONTACT@CGRINDIA.ORG / GREENREVOLUTIONAP@GMAIL.COM, 9676957000 / 9676957666, WWW.CGRINDIA.ORG

COUNCIL FOR GREEN REVOLUTION

UN WATER

# మార్చి 22
# ప్రపంచ జల దినోత్సవం

## 2019 అందరికీ నీరు - నీరు మానవ హక్కు

ప్రపంచవ్యాప్తంగా నానాటికీ క్షీణిస్తున్న నీటి వనరులు పరిసితిని గుర్తించి ఐక్యరాజ్య సమితి *1993*లో మార్చి *22* తేదీని ప్రపంచ జల దినోత్సవంగా ప్రకటించింది. మానవాళి వృద్ధికి పర్యావరణ సమతుల్యతకు మరియు నీటికి గల అవినాభావ సంబంధాన్ని ప్రాముఖ్యతను ప్రపంచమంతా చాటి చెప్పేందుకు ఈ రోజు అనేక కార్యక్రమాలు నిర్వహించబడతాయి. నీటికి సంబంధించి ప్రతిఏటా ఒక అంశంతో ఈ రోజును జరుపుకుంటారు.

2019కి గాను "**అందరికీ, అంతటా, అన్నివేళలా నీరు ప్రాథమిక హక్కు**" అనే అంశంతో జరుపుకోబడుతున్నది. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు కూడా అందరికీ సమాన అభివృద్ధి అవకాశం ప్రాథమిక ప్రాధాన్యతగా ప్రకటించింది. అలాగే సుస్థిరాభివృద్ధి 17 లక్ష్యాల్లో ఒకటైన 6వ లక్ష్యం కూడా 2030 నాటికి అందరికీ నీటి వసతి మరియు నీటి వనరుల సుస్థిర యాజమాన్యం, పరిరక్షణ అనే ఆశయాన్ని నిర్దేశించింది.

నేటికీ ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది రక్షిత నీటి లభ్యతకు నోచుకోకుండా ఉన్నారు. నివాసప్రాంతాలు, విద్యాలయాలు, కర్మాగారాలు, కార్యాలయాలు, పరిశ్రమలు, పంటపొలాలు.. అన్నీ కూడా నీటికి సంబంధించిన సమస్యలు ఎదురుకుంటున్నాయి మరియు ముఖ్యంగా స్త్రీలు, పిల్లలు, వృద్ధులు, కాందిశీకులు, నిరుపేదలు, ఆదివాసీలు, వికలాంగులు వంటి వర్గాలు నీటి హక్కుపట్ల వివక్షకు గురవుతున్నారు, విస్మరించబడుతున్నారు. నీరు సహజ మానవహక్కు, పారిశుద్ధ్యంతో కలిపి అన్ని అవసరాలకు అందరికీ సరిపడా నీటి వసతి ఆరోగ్యకరమైన, సుస్థిర, శాంతియుత, సంపన్న సమాజానికి ఎంతో అవసరం. అందరికీ నీటి హక్కు కల్పించకుండా అభివృద్ధి పథంలో ముందుకు సాగలేం.

పేదరికం, అసమానతలు, ప్రకృతి విపత్తులు, మానవహక్కుల సంక్షోభం మరియు పెరుగుతున్న నిర్వాసితులు వంటి అనేక సమస్యలు ముప్పిరిగొంటున్న నేటి ప్రపంచంలో ఎవరినీ విస్మరించకుండా ప్రతి ఒక్కరికీ నీటి వసతిని కల్పించడం గురించి 2019 జలదినోత్సవం సందర్భంగా సమాలోచన జరుపబడుతుంది. అలాగే అందరికీ నీరు అనే నినాదంతో సుస్థిరాభివృద్ధికి, మార్పుకు ఎలా దారులు వేయాలో చర్చించబడుతోంది.





**కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ (సి.జి.ఆర్)** సంస్థ గత 9 సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణకు, సుస్థిరాభివృద్ధి కొరకు కృషి చేస్తున్నది. సి.జి.ఆర్ నేటి వరకు 32,90,512 మొక్కలను 10,21,663 మంది పాఠశాల విద్యార్థుల భాగస్వామ్యంతో తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో నాటించడం జరిగింది. తూర్పుకనుమల పరిరక్షణ కోసం 3 ప్రాంతీయ, 2 జాతీయ సదస్సులను నిర్వహించి ఒక సమగ్ర నివేదికను రూపొందించింది. సిలార్‌పల్లి అనే గ్రామాన్ని సుస్థిర హరిత గ్రామంగా తీర్చిదిద్దుతున్నది. హైదరాబాద్‌కు చేరువలో అంతర్జాతీయ స్థాయి పర్యావరణ శిక్షణ, పరిశోధన సంస్థను నెలకొల్పుతున్నది. తెలంగాణ ప్రభుత్వంచే 2016 మరియు 2017 సం.లలో హరిత మిత్ర పురస్కారాన్ని అందుకున్నది. 2016సం.లో క్యాపిటల్ ఫౌండేషన్ ఢిల్లీ వారిచే జస్టిస్. కుల్‌దీప్ సింగ్ జాతీయ పురస్కారాన్ని అందుకున్నది.

## సుస్థిరాభివృద్ధి లక్ష్యం -6

6.1. సార్వత్రిక, సమాన హక్కులతో కూడిన నాణ్యమైన చవకైన తాగునీటిని అందరికీ అందించడం.

6.2. సరియైన, సమానమైన స్థాయిలో పారిశుధ్య, స్వచ్ఛ పరిసరాల వసతుల కల్పన మరియు బహిరంగ మల విసర్జన అరికట్టడం, స్త్రీలు, పిల్లలు, మరియు ఇతరుల పారిశుద్ధ్య అవసరాల గురించి ప్రత్యేక శ్రద్ధ చూపడం.

6.3. నీటి కాలుష్యాన్ని నివారించి, నీటి నాణ్యతను మెరుగుపర్చడం, ప్రమాదకర విష రసాయనాలు, పదార్థాలను నీటిలో వదలడాన్ని నిర్మూలించడం, శుద్ధిచేయని నీటి విడుదలను సగానికి తగ్గించడం, వ్యర్థ జలాల శుద్ధిలో నీటి పునరుత్పత్తిని గణనీయంగా పెంపొందించడం మరియు సురక్షిత పునర్వినియోగాన్ని ప్రపంచవ్యాప్తంగా పెంపొందించడం.

6.4. అన్ని రంగాలలో నీటి వినియోగ విధానంలో గణనీయమైన మార్పులు తీసుకురావడం, సుస్థిరంగా నీటి వనరులను అభివృద్ధి మరియు సరఫరా చేయడం ద్వారా నీటి వనరులను పరిరక్షించి, నీటి కొరతను ఎదుర్కొంటున్న వారందరికీ ఉపశమనం కల్పించడం.

6.5. అన్ని స్థాయిలలో సమగ్ర నీటియాజమాన్య విధానాన్ని అమలు పరచడం, దేశాల మధ్య నీటి వనరుల యాజమాన్యాన్ని పెంపొందిచడం.

6.6. నీటితో అవినాభావ సంబంధాన్ని, జీవావరణ వ్యవస్థలైన పర్వతాలు, అడవులు, చిత్తడి నేలలు కలిగిన నదులు, భూగర్భ జలాలు, సరస్సుల పరిరక్షణ.

6.7. అభివృద్ధి చెందుతున్న దేశాలలో జలవనరులు, పారిశుద్ధ్య రంగాలలో ఉదాహరణకు నీటి సంరక్షణ, క్షారజలశుద్ధి, నీటి వినియోగంలో నైపుణ్యాలు, వ్యర్థజలాల శుద్ధి, పునరుత్పత్తి, పునర్వినియోగంలో అంతర్జాతీయ సహకారం పెంపొందించడం సామర్థ్యాలను మెరుగుపరచడం

6.8. నీటి యాజమాన్యం, పారిశుద్ధ్యం మెరుగుదలలో స్థానిక ప్రజలను ప్రోత్సహించి, బలోపేతం చేయడం.




## అందరికీ నీరు, మనందరం:

* ఇంటా, బయటా, అన్నిచోట్లా నీటిని పరిరక్షించి అందరికీ అందేలా ప్రతిజ్ఞ చేద్దాం.
* జలచైతన్యానికి, జల సమానత్వానికి కృషిచేద్దాం.
* ఇంటివద్ద, పొలంవద్ద, విద్యాలయాలలో, కర్మాగారాలలో, ఎక్కడైనా అందరూ నీటిని పొదుపుగా వాడుకుని జల సంరక్షణకు కృషి చేయాలి.
* ఇంకుడు గుంతలు, వాననీటి సంరక్షణ, చెట్లు నాటడం, ఇతర కార్యక్రమాల ద్వారా మీమీ ప్రాంతాలలో నీటి వనరుల వృద్ధికి కృషి చేయాలి.

COUNCIL FOR GREEN REVOLUTION: 1448, STREET NO.17, BANJARA GREEN COLONY, ROAD NO.12, BANJARA HILLS, HYDERABAD – 500034. CONTACT@CGRINDIA.ORG / GREENREVOLUTIONAP@GMAIL.COM, 9676957000 / 9676957666, WWW.CGRINDIA.ORG